సొంత గూడు లేక..


చిట్టివలసలో డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహిస్తున్న కేజీబీవీ భవనం

చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత గూడు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందు చిట్టివలస జెడ్పీ హైస్కూల్లో, తర్వాత అక్కడే కేజీబీవీ భవనంలో డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నారు. వసతి, హాస్టల్, ఫర్నిచర్ అన్నీ సమకూరి, గాడిన పడుతున్న తరుణంలో కళాశాలకు ప్రత్యామ్నాయ వసతి చూసుకోవాలనడంతో ఉన్నపళంగా ఎక్కడికి వెళ్లిపోగలమని అధ్యాపకులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అడ్మిషన్ల సమయం కావడంతో ఆన్‌లైన్‌లో జరిగే ప్రవేశాలకు అడ్రస్ ఎక్కడిది ఇవ్వాలనేది మరో ప్రశ్న.

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వసతి వెతలు
- కేజీబీవీ భవనంలో తరగతులు
- ప్రత్యామ్నాయం చూసుకోవాలన్న అధికారులు
- ఆందోళనలో అధ్యాపకులు, విద్యార్థులు

తగరపువలస: చిట్టివలస జెడ్పీ హైస్కూల్లోని టైప్-4 భవనంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండేళ్లుగా నడుస్తోంది. ఇటీవల ఈ భవనాన్ని పరిశీలించిన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జోగ చంద్రశేఖరరావు వచ్చే విద్యాసంవత్సరంలో కేజీబీవీని అందుబాటులోకి తీసుకు వస్తున్నందున ప్రత్యామ్నాయం చూసుకోవాలని డిగ్రీ కళాశాల యాజమాన్యానికి సూచించారు. దీంతో కళాశాలకు వసతి సమస్య ఎదురైంది.


ఆనందపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన 5 ఎకరాల స్థలం

2020-21 విద్యాసంవత్సరంలో స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన తరగతి గదులలోనే ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి అధ్యాపకులు తమకు కేటాయించిన గంటల ప్రాతిపదికన ఇక్కడ తరగతులు నిర్వహించేవారు. రెండేళ్ల పాటు తరగతులు నిర్వహించినా 2022-23 విద్యాసంవత్సరంలో పూర్తి స్థాయిలో వసతులు లేక అడ్మిషన్లు జరగలేదు. తరువాత జెడ్పీ బాలికల హైస్కూల్లో విద్యార్థినుల సంఖ్య కూడా పెరగడంతో డిగ్రీ విద్యార్థినులకు తరగతి గదులు కేటాయించలేకపోయారు. దీంతో ఖాళీగా ఉన్న కేజీబీవీ భవనంలో 2023-24 విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కో ఎడ్యుకేషన్‌గా మార్చి తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఈ డిగ్రీ కళాశాలలో చేరుతున్నారు. ఉమ్మడి విశాఖకు చెందిన ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చినవారు కూడా ఇక్కడ ప్రవేశాలు పొంది, కళాశాల వసతి గృహాలలో ఉంటున్నారు. గతేడాది మొదటి బ్యాచ్ విద్యార్థులు కూడా రిలీవయ్యారు.


కేజీబీవీ భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు


ఇటీవల ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి సంవత్సరం విద్యార్థులు

కళాశాల గాడిన పడుతున్న వేళ...

ప్రస్తుతం చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఆదరణ లభిస్తుంది. శాశ్వతంగా ప్రిన్సిపాల్‌తో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించారు. దాతలు ఫర్నిచర్ సమకూర్చారు. ఇటీవల కలెక్టర్ కూడా శాశ్వతంగా కళాశాల భవన నిర్మాణం కోసం ఆనందపురంలోని సర్వే నంబర్ 276లో ఐదు ఎకరాలు కేటాయించారు. ఇక్కడ భవన నిర్మాణానికి కనీసం ఏడాది పట్టవచ్చు. ఈలోగా కేజీబీవీ నుంచి బయటకు పంపిస్తే కళాశాల తరగతుల నిర్వహణ మళ్లీ మొదటికి వస్తుంది. ప్రస్తుతం బీఏ హిస్టరీ-10, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ఫస్టియర్- 24, సెకండ్ ఇయర్ - 9, బీఎస్సీలో బోటనీ ఫస్టియర్-14, సెకండ్ ఇయర్-8, జువాలజీ ఫస్టియర్-13, సెకండ్ ఇయర్-10, మాథ్స్ ఫస్టియర్-16, సెకండ్ ఇయర్-10, కెమిస్ట్రీ-14 కలిపి మొత్తం 128 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది ప్రవేశాలతో కలిపి కళాశాల విద్యార్థుల సంఖ్య 250 దాటవచ్చని అంచనా. ఈ తరుణంలో కళాశాలకు వేరే వసతి అంటే ఎలా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సొంత భవనం వచ్చేవరకు ఇక్కడే ఉంచాలి


మా డిగ్రీ కళాశాలకు సొంతంగా వసతి సౌకర్యం కల్పించే వరకు ఇక్కడే కొనసాగించాలి. చిట్టివలస అన్ని సౌకర్యాలకు కేంద్రంగా ఉంది. వసతిగృహం కూడా అందుబాటులో ఉంది.
– బి.కిరణ్, విద్యార్థి, అరకు

ఇక్కడైతే భద్రత ఉంటుంది


మేము కూడా ప్రభుత్వ విద్యాసంస్థకు చెందిన వారమే. ప్రైవేట్ విద్యాసంస్థ కాదు. ఇప్పటికీ పూర్తిగా సదుపాయాలు లేకపోయినా సర్దుకుని చదువుకుంటున్నాం. మమ్మల్ని ఎక్కడికీ తరలించవద్దు.
– కె.దుర్గాభవాని, విద్యార్థిని, నర్సీపట్నం

చిట్టివలసలో నిర్మించాలి


చిట్టివలసలో 30 ఏళ్ల క్రితమే ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకు వస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. ఎలాగోలా డిగ్రీ కళాశాల వస్తే దానిని ఆనందపురం తరలించే ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాల్లోనే జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్మించాలి.
–బల్ల వెంకటరావు, చిట్టివలస

పేద విద్యార్థులు చదువుకుంటారు


చిట్టివలసలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేద విద్యార్థులకు వరం. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో రూ.వేలకు వేలు ఫీజులు చెల్లించుకోలేని వారికి అందుబాటులో ఉంది. ఇప్పుడు ప్రత్యామ్నాయం చూసుకోమంటే ఈ ప్రాంతంలోనే ప్రభుత్వం చూపించాలి.
–పొట్నూరు చంద్రశేఖర్, టి.నగరపాలెం

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

మధురవాడ: ఆనందపురం 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిర్వహణ, మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆనందపురం, వేములవలస, ఎల్‌వీ పాలెం, పాలవలస, గుడిలోవ, బాకురుపాలెం, ఐటీ బీపీ, పందలపాక, పొడుగుపాలెం, చందక, కుసులువాడ, గొట్టిపల్లి, జగన్నాథపురం, వెంకటాపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

భీమునిపట్నం: చిట్టివలస సత్యసాయి సేవా సమితి, విశాఖ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భీమిలి మండలం కృష్ణంరాజుపేట వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 70 మందిని పరీక్షించి, అవసరమైన మందులు అందించారు. 15మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించడంతో, త్వరలో చేయిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ డాక్టర్ దివ్య ప్రశాంత్, సత్యసాయి సేవా సమితి జోనల్ కో-ఆర్డినేటర్ ఎం.వి.సత్యసాయి, జోనల్ యూత్ కో-ఆర్డినేటర్ డి.శరత్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

పద్మనాభం: రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించాలని ప్రకృతి వ్యవసాయం అసోసియేట్ హేమసుందర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై పాండ్రంగిలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ఆరగిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులు కోరాడ అప్పలనారాయణ, కృష్ణలను దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీ విద్యా సాగర్, మాజీ సర్పంచ్ పల్లి మహేష్, మహంతి శ్రీను, పిన్నింటి రమణ పాల్గొన్నారు.

శ్రీవారి అన్నప్రసాదానికి రూ.లక్ష విరాళం


బాండ్ స్వీకరిస్తున్న శ్రీనివాస్

తగరపువలస: చిట్టివలస నాగవంశం సంఘం వ్యవస్థాపకుడు కాళ్ల గురునాయుడు పేరుమీద తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు కేజీఎస్ చారిటబుల్ ట్రస్ట్ రూ.1లక్ష విరాళం అందించింది. తిరుపతిలో ఈ విరాళాన్ని అందజేయగా, ట్రస్ట్ చైర్మన్ కాళ్ల శ్రీనివాస్‌కు బాండ్ అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

ఊరి బాగుకోసం అందరూ సహకరించాలి


పెద్దిపాలెం గ్రామ సభలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

మధురవాడ: ఊరి బాగు కోసం జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ కోరారు. పెద్దిపాలెంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. పరిశుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. బహిరంగ మల విసర్జన విడనాడాలని, ప్రతి ఒక్కరూ టాయిలెట్స్ విధిగా వాడాలని సూచించారు. గ్రామ కార్యదర్శి ప్రసాద్, ఈవోపీఆర్‌డీ సత్యనారాయణ, సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ, ఎంపీటీసీ పద్మజ, సీనియర్ నాయకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పీఎం పాలెం: భర్త అదృశ్యంపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాలివి.. పీఎం పాలెం వెస్ట్ వింగ్స్‌లోని ఫ్లాట్ నంబరు 206లో నడింపల్లి సత్య రఘురామ కృష్ణంరాజు, నడింపల్లి సుభద్రమ్మ దంపతులు నివసిస్తున్నారు. సోమవారం తెల్లవారుజాము 3.30 గంటల సమయంలో రఘురామ కృష్ణంరాజు ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయారు. ఉదయం 6.30 గంటల సమయంలో తాను ఆత్మహత్య చేసుకుంటానని తెలియజేస్తూ బంధువుకు వాట్సాప్ మెసేజీ పంపాడు. పోలీసులకు చేసిన ఫిర్యాదులో సూసైడ్ వాట్సాప్ మెసెజ్ గురించి సుభద్రమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

భీమునిపట్నం: చిట్టివలస అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను అగ్నిమాపక అధికారి జి.శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు ఎక్కడైనా జరిగితే, తమకు సమాచారం వచ్చిన వెంటనే స్పందించి వెంటనే వెళ్లి తగిన చర్యలను తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో చిప్పాడ దివీస్ సంస్థ సేఫ్టీ అధికారులు చంద్రశేఖర్, సురేష్, ఎంఎఫ్‌సీ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలింపునకు అధికారుల చెక్


గ్రావెల్ తరలింపును అడ్డుకుంటున్న వీఆర్వో వెంకటేశ్

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ సర్వే నెంబర్ 19లో కొండను తవ్వి, అనుమతి లేకుండా చేస్తున్న గ్రావెల్ తరలింపునకు రెవెన్యూ అధికారులు సోమవారం అడ్డుకట్ట వేశారు. గతంలో ఈ ప్రాంతంలో రాజీవ్ స్వగృహకు కొన్ని ప్లాట్లు కేటాయించారు. అయితే రెవెన్యూపరంగా ప్లాట్లు కేటాయించినా, ఇదంతా కొండ ప్రాంతం కావడంతో కొండను తవ్వాలన్నా, ఇక్కడి గ్రావెల్ తరలించాలన్నా రెవెన్యూ, మైనింగ్ అనుమతులు తప్పనిసరి. కానీ అనుమతులు లేకుండా, రాత్రి పగలు తేడా లేకుండా కొండను పిండి చేసి ఓ వ్యక్తి ఏకంగా లారీల ద్వారా రాయిని, గ్రావెల్‌ను ఆక్రమంగా తరలించి లక్షల్లో వ్యాపారం చేస్తున్నాడు. వాస్తవానికి ఈ ప్రాంతానికి ఒక వైపు గుడి, మరోవైపు కళాశాలలు ఉన్నాయి. ఇక్కడ మిషన్లు పెట్టి పనులు నిర్వహించడం వలన భారీ శబ్దాలతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఒక్కసారిగా లారీలతో గ్రావెల్ తరలింపు కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పలువురు అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం మధ్యాహ్నం సంఘటనా స్థలానికి వీఆర్వో వెంకటేష్ చేరుకుని గ్రావెల్ తరలింపునకు సంబంధించిన అనుమతులు తనిఖీ చేశారు. అయితే ఎటువంటి అనుమతులు లేకపోవడంతో గ్రావెల్ తరలింపును అడ్డుకున్నారు. దీనిపై తహసీల్దార్ పాల్ కిరణ్‌ను వివరణ కోరగా ఇక్కడ ప్లాట్లకు అనుమతి ఉందని, కానీ కొండ తవ్వడానికి, గ్రావెల్ తరలింపునకు ఎటువంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ఇప్పటికే మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనుమతులు తీసుకున్న తరువాతే తవ్వకాలు జరపాలని సూచించారు.

స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్

- విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని చదవాలి
- కలెక్టర్ హరేందిరప్రసాద్
- జయంతి వేళ రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు


ఆనందపురంలో నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పెద్దిపాలెం కేక్ కట్ చేస్తున్న నేతలు


ఏపీఎస్‌పీ పోలీస్ బెటాలియన్‌లో ..


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


డైట్ సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


మధురవాడ జోనల్ ఆఫీసు వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న కలెక్టర్ హరేందిర ప్రసాద్


ఎంపీడీవో కార్యాలయం వద్ద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ వాసురాజు, అధికారులు


తాళ్లవలస వద్ద అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో..


పద్మనాభం జంక్షన్‌లో..


మామిడిపాలెం వద్ద నివాళులర్పిస్తున్న రెండో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు


బంగ్లా మెట్టలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న నేతలు

భీమునిపట్నం: అంబేడ్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్ఫూర్తిప్రదాత అని కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు. ఆయన ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థాయికి చేరుకున్నారని, విద్యార్థులందరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకుని చదవాలని సూచించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా భీమిలిలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ఎన్ని ఇబ్బందులు, సమస్యలు ఎదురవుతున్నా వాటిని ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటూ భారత రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆర్డీవో సంగీత్ మాథూర్, తహసీల్దారు రామారావు, ఎంఈవో జయప్రద, వసతి గృహవార్డెన్ ఆనందకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కంటుబోతు రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు ఈర్ల ఈశ్వరావు, తోనంగి అప్పలనాయుడు, బుగత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదే విగ్రహానికి బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవి కుమార్, మండల అధ్యక్షురాలు నాగమణి నివాళులర్పించారు.

- గుడిలోవ సరస్వతి విద్యావిహార్ విద్యార్థులు జంక్షన్‌లో ర్యాలీ నిర్వహించారు.
- ఐనాడ సచివాలయంలో సర్పంచ్ కోరాడ ఆరంజ్యోతి, మాజీ ఎంపీపీ కురిమిన లీలావతి, రెడ్డిపల్లిలో వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, బీజేపీ నాయకుడు వేరు వేరు వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పీఎం పాలెం: బక్కన్నపాలెం ఏపీఎస్‌పీ పోలీస్ బెటాలియన్‌లో 16వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ కేవీ మురళీకృష్ణ, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆనందపురంలో..

మధురవాడ: వేములవలస ఎస్సీ కాలనీలో వైస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుమ్మిద అప్పలసూరి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బహుజన పార్టీ నాయకుడు భాగం గోపాలరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, దళిత నాయకులు సియాద్రి రాంబాబు, ఉప్పాడ సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ రాంబాబు, వెంకటరమణ, సూరిబాబు, బంక శ్రీను పాల్గొన్నారు.

భీమునిపట్నం: మూడో వార్డు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యలయం, డైట్ సెంటర్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మూడో వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, ఇన్‌చార్జి మైలపల్లి షణ్ముఖరావు, నాయకులు పాల్గొన్నారు.

- మండలపరిషత్ కార్యాలయం వద్ద విగ్రహానికి ఎంపీపీ దంతులూరి వాసురాజు, ఎంపీడీవో హనుమంతరావు, అధికారులు నివాళులర్పించారు.
- మామిడిపాలెం వద్ద వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి శిల్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. భీమిలి కొండపేట వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చిత్రపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.
- తాళ్లవలసలో ఎస్సీ కాలనీ వద్ద అంబేడ్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షుడు బోని సన్నిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగం గోపాలరావు, గోడి నాగేశ్వరరావు, వాడ్రు సూరిబాబు పాల్గొన్నారు.

తగరపువలస: చిట్టివలస బంతాట మైదానంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఈఎన్‌టీ ఆస్పత్రి సూపరింటెండెంట్ గొండేల హరికృష్ణ నివాళులర్పించారు. పతివాడ రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాది అప్పారావు పాల్గొన్నారు.

- బంగ్లా మెట్టలో ఎస్సీ సెల్ నాయకుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి నివాళులర్పించారు.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి, టి.నగరపాలెంలో సర్పంచ్ ఛాయా గౌతమి, ఎంపీటీసీ పల్లా నీలిమ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.
- ఆనందపురం మండలం పెద్దిపాలెంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ బి.భారతమ్మ, ఎంపీటీసీ ఎం.పద్మజ పాల్గొన్నారు.
- తగరపువలస సీపీఐ ఆఫీసులో కానూరు రాంబాబు, మజ్జివలస ఎస్సీ కాలనీలో పందిరి కన్నారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

మధురవాడ: మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ కుడితి రామారావు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సియాద్రి కనకరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ నగరాల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతిన హనుమంతురావు, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు వంకాయల మారుతీ ప్రసాద్, వివిధ విభాగాలు నాయకులు పిళ్లా సూరిబాబు, పెంట్ర అప్పన్న, కుడితి నాని, ప్రసాద్, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, మల్లయ్యపాలెంలో గ్రామ పెద్దలు రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించారు.
- మధురవాడ బీజేపీ మండల అధ్యక్షుడు యండ అప్పారావు ఆధ్వర్యంలో, ఎండాడ మండల అధ్యక్షుడు చోడవరపు నాగరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


విలాస్కాన్‌పాలెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముత్యాలు

పద్మనాభం: విలాస్కాన్‌పాలెం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ విగ్రహాన్ని పోలీస్ శాఖ రిటైర్డు ఉద్యోగి కుంచంగి ముత్యాలు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లి సత్యవతి, మాజీ సర్పంచ్ నల్లి సన్యాసప్పడు, వైఎస్సార్ సీపీ నాయకుడు బోని సన్యాసినాయుడ, రామసింగు ముత్యాలనాయుడు పాల్గొన్నారు.

ఆనందపురం మామిడిలోవలో..

మధురవాడ: ఆనందపురం మామిడిలోవలో దళిత మహిళా నాయకురాలు డెంకాడ కృష్ణమ్మ సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, వైఎస్సాసీపీ నాయకులు బలిరెడ్డి మహేష్ తదితరులు ప్రారంభించారు. పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.


మామిడిలోవలో..